# టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి చెంతకు తిక్కారెడ్డి వర్గం



**మంత్రాలయం , ఆగస్టు 5,మనం న్యూస్ ;-** మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ బాధ్యులు ఎన్. రాఘవేంద్ర రెడ్డి చెంతకు తిక్కారెడ్డి వర్గీయులైన గొబ్బుర్ చిన్నభీమ ( మాజీ వార్డు నెంబర్) , పెద్దభీమ , రవి , ప్రాణేష్ , అనుచరులు 60 మంది బుధవారం చేరారు. ఆయన వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మంత్రాలయం గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వ్యక్తిగత భేదాలను పక్కన పెట్టి ఒకే జెండా కింద కలిసి పనిచేయాలని అలాగే రానున్న రోజుల్లో మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. తదనంతరం చిన్నభీమ మాట్లాడుతూ రాఘవేంద్ర రెడ్డి నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ,పార్టీ అభివృద్ధి కోసం కలిపి ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి , మాజీ సర్పంచ్ ఎన్. రఘునాథరెడ్డి , టిడిపి యువ నాయకులు రాకేష్ రెడ్డికి చిన్న బీమా శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచాల సొసైటీ డైరెక్టర్ తిమ్మప్ప టిడిపి సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి ,టిడిపి నాయకులు మద్రి శివకుమార్ , పేతురు ,దేవిడ్ , మేకల నరసింహ మంగలి మల్లి టీడీపీ కార్యకర్తలు , తదితరులు ఉన్నారు

# డీలర్ షాపు పై డిఎస్ఓ విచారణ



**మంత్రాలయం , ఆగస్టు 5,మనం న్యూస్ ;-** మండల పరిదిలోని మాలపల్లి గ్రామంలో చౌకధరల దుకాణం 29 పై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజా రఘువీర్ బుధవారం విచారణ చేపట్టారు. గ్రామంలోని బెస్థ నాగలక్ష్మి కి పేరుతో ఉన్న రేషన్ షాపు నెంబరు 29 ని గత మూడు నెలల క్రితం రద్దు చేశారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా తహసీల్దార్ రమాదేవి ఆదేశాల మేరకు గ్రామ విఆర్ఏ మాల జయలక్ష్మి పై డీలర్ షాపును నిర్వహిస్తూ వచ్చారు. గతంలో రేషన్ షాప్ ను నిర్మించిన బెస్థ నాగలక్షి మళ్లీ జిల్లా కలెక్టర్ కు ధరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో డిఎస్ఓ విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాఘవేంద్ర , విఆర్ఓ లు ఆనందం ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ పొలాల్లో పీఎండీఎస్ విత్తనాల చల్లింపు -


## - కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమం



**తుగ్గలి, ఆగస్టు 5 ( ప్రభ మనం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖాళీగా ఉన్న వ్యవసాయ పొలాల్లో పీఎండీఎస్ విత్తనాలను చల్లే కార్యక్రమాన్ని బుధవారం సంబంధిత అధికారులు సమన్వయంతో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పశువులకు పచ్చిమేత లభ్యత పెంపు, ఖాళీ భూములను సద్వినియోగం చేసుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా పీఎండీఎస్ విత్తనాల కిట్లను సిద్ధం చేసి రైతులకు పంపిణీ చేశారు. అనంతరం ఖాళీగా ఉన్న పొలాల్లో విత్తనాలను చల్లించి, వాటి సాగు విధానం, నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో పచ్చిమేత కొరతను అధిగమించడంతో పాటు పశుసంపద అభివృద్ధికి దోహదం చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) లక్ష్మీనారాయణ, ఏపీ సీఎం లింగప్ప, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు రైతులు కార్యక్రమంలో పాల్గొని విత్తనాల చల్లింపు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ, పశుసంవర్ధక కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు.

# దళితుల సమస్యలపై వైఎస్ జగన్‌కు వినతి

### మాజీ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎంఆర్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చెక్క పక్కీరప్ప



**తుగ్గలి, ఆగస్టు 5 ( ప్రభ మనం న్యూస్):** ఏపీ ఎంఆర్పీఎస్ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి చెక్క పక్కీరప్ప బుధవారం విజయవాడ సమీపంలోని మంగళగిరిలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు, వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఘటనలపై ఆయన మాజీ ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, దళితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి, దళితుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తమ పార్టీ కట్టుబడి ఉందని చెప్పినట్లు చెక్క పక్కీరప్ప తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, బాధితులకు అండగా నిలిచే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నట్లు వెల్లడించారు. అనంతరం చెక్క పక్కీరప్ప మాట్లాడుతూ, దళితుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు. స్థానిక ప్రజల సమస్యలను సంబంధిత వేదికలపై ప్రస్తావిస్తూ న్యాయం జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తా: మాజీ సీఎం వైఎస్ జగన్‌తో భేటీ అనంతరం చెక్క శ్రీను



**తుగ్గలి, ఆగస్టు 5 ( ప్రభ మనం,న్యూస్):** తుగ్గలి మండలంలోని చిన్న జొన్నగిరి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు చెక్క శ్రీను బుధవారం మంగళగిరిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుగ్గలి మండలంతో పాటు చిన్న జొన్నగిరి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక పరిస్థితులు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను మాజీ ముఖ్యమంత్రికి వివరించినట్లు చెక్క శ్రీను తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా చర్చించినట్లు పేర్కొన్నారు. అనంతరం చెక్క శ్రీను మాట్లాడుతూ, ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై వారి కష్టసుఖాల్లో అండగా నిలవాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని మాజీ ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని ఆయన ఇచ్చిన సందేశం తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. మాజీ ముఖ్యమంత్రిని ప్రత్యక్షంగా కలిసి ఆశీస్సులు పొందడం తన రాజకీయ జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిపోతుందని చెక్క శ్రీను పేర్కొన్నారు. ఆయన మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూనే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రికి చెక్క శ్రీను కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు కట్టుబడి ఉంటానని వెల్లడించారు.


# ఇంటింటికి సంక్షేమంతో ఇంటింటికి తెలుగుదేశం





**కోసిగి,ఆగస్టు,05, ప్రభ మనం:** మాన్యశ్రీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 45 రోజుల "ఇంటింటికి సంక్షేమంతో -- ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా 10వ రోజు కోసిగి టౌన్‌లోని 7 & 9 వార్డుల్లో మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు అబ్జర్వర్ శ్రీ ఖ.హరి గారు మరియు యువ నాయకులు శ్రీ ఎన్.రాకేష్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేరేలా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, "ప్రజల సంక్షేమమే లక్ష్యం -- రాష్ట్ర అభివృద్ధే ధ్యేయం" అనే సంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ఇంచార్జి గారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్తురెడ్డి, మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జ్ఞానేష్, సొసైటీ చైర్మన్ నాడినేని అయ్యన్న, మాజీ జెడ్పీటీసీలు తోవి రామకృష్ణ,జక్కనగేని వెంకటేష్, సాతనూరు కోసిగయ్య, హొళగుందా కోసిగయ్య,అరివిలి వీరేష్, నాడినేని మహాదేవ, జంపాపురం కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రంగారెడ్డి, సంజీవిగేని ఈరన్న, మైనారిటీ నాయకులు కలందర్, గౌస్, పోతుల వీరారెడ్డి, సొట్టయ్య, కొండగేని నర్సిరెడ్డి, అలాగే టౌన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర



**తుగ్గలి, ఆగస్టు 5 ( ప్రభ మనం న్యూస్):** ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా అభివృద్ధి, తుగ్గలి మండల ప్రజా సమస్యలు, గ్రంథాలయాల బలోపేతం, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన వంటి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్యా రంగ ప్రగతిపై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించిన నాగేంద్ర, తుగ్గలి మండల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ భేటీతో తుగ్గలి మండల అభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందనే ఆశాభావాన్ని పార్టీ శ్రేణులు, ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి

తిమ్మయ్య చౌదరి



**తుగ్గలి,ఆగస్టు,01:( ప్రభ మనం న్యూస్)** :మండల పరిధిలోని గిరిగట్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నాయకుల ముందుకు సాగుతున్నారు మండల పరిధిలోని గిరిగట్ల గ్రామంలో ప్రజలకు సంక్షేమ పథకాల గురించి తెలియచేశారు. ఈ సందర్భంగా తిమ్మయ్య చౌదరి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రచారం పత్రమును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న తిమ్మయ్య చౌదరి ప్రజలందరూ అండగా ఉంటానని కూటమి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వచ్చేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించాడు. ఈ కార్యక్రమాలలో పత్తికొండ అడ్వైజర్ పొలయ్య, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ మెంబర్ వెంకటపతి, తిమ్మయ్య చౌదరి,కొమ్ము వెంకటేష్, రామలింగయ్య, రామచంద్రయ్య,మనోహర్ చౌదరి,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు,సతీష్,చంద్ర శేఖర్,వెంకట స్వామి, సత్యప్రకాశ్,మల్లి,బలరాముడు,మధుబాబు, వెంకటరెడ్డి,వెంకటేశ్వర్లు,రాము నాయక్,సోమశేఖర్, మహేష్,ఎదద్దులదొడ్డి రవి,బీమలింగ, తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడుపరాదు

ఎస్సై మల్లికార్జున



**తుగ్గలి, ఆగస్టు 5:( ప్రభ మనం న్యూస్ ):** మండల పరిధిలోని జొన్నగిరి పోలీస్ స్టేషన్ బుధవారం పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిబ్బందితో కలిసి వాహనదారులను నిలిపివేసి బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎంతటివారైనా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న ఆయన,వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. రానున్న రోజుల్లో తనిఖీలను మరింత తీవ్రతరం చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

# "గొడవతో శ్రీమఠంలో పసిపాపను వదిలిన తల్లి"



**మంత్రాలయం ,ఆగస్టు 5,మనం న్యూస్ :** నందవరం మండలం గురజాల గ్రామానికి చెందిన భార్యాభర్తల ఇంట్లో చిన్న గొడవ జరిగింది. ఆ కోపంతో ఓ తల్లి బుధవారం తన ఏడాది పసిపాపను మంత్రాలయం శ్రీమఠం పరిమళ ప్రసాదం కౌంటర్ వద్ద వదిలి వెళ్లింది. విషయం తెలుసుకున్న మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున తన సిబ్బంది సహాయంతో పాపను స్వాధీనం చేసుకున్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమిత్రమ్మ సమక్షంలో తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పాపను అప్పగించారు. వారికి ఇప్పటికే 3 కూతుర్లు, కొడుకు ఉన్నారని సమాచారం. చిన్న గొడవలకు పిల్లలను ఇలా వదిలివేయడం సరికాదని పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు హెచ్చరించారు. ఈ ఘటనలో శ్రీమఠం సెక్యూరిటీ సిబ్బంది సహకరించారు.

# గంగపుత్రుల వారసత్వ భూమిపై కబ్జా యత్నాన్ని అడ్డుకుంటాం

## చట్టవిరుద్ధ ఆక్రమణలకు తావులేదు

## బాధిత మహిళలకు టీడీపీ అండగా ఉంటుంది

## రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి భరోసా





**పెద్దకడబూరు ఆగస్టు 05,ప్రభ మనం:** మండల కేంద్రమైన మంత్రాలయం గ్రామ పరిధిలోని సర్వే నెం. 111/3లో గంగపుత్రుల కుటుంబానికి చెందిన మహిళలకు సుమారు 8 సెంట్ల విలువైన స్థలం ఉందని,ఆ భూమి వారి తల్లిదండ్రులు గిఫ్ట్ డీడ్ ద్వారా చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంతో వంశపారంపర్యంగా సంక్రమించిన ఆస్తిగా ఉందని రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబం తమ స్థలం చుట్టూ రక్షణ కోసం గతంలోనే బండలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ,ఇటీవల కొందరు వైసీపీకి చెందిన స్థానిక నేతలు వాటిని ధ్వంసం చేసి భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి బుధవారం సాయంత్రం,సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజినేయులు,బీసీ సాధికారిత రాష్ట కమిటీ సభ్యులు డి.మల్లికార్జున,డీలర్స్,ఎం.ఆదాము జి.ఆశన్న లతో, కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత మహిళలతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. మహిళల పేరపై చట్టబద్ధంగా నమోదైన ఈ వారసత్వ ఆస్తిపై ఎలాంటి అక్రమ కబ్జాలను కూడా సహించబోమని,బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. భూమి కబ్జాలు,దౌర్జన్యాలు,బెదిరింపులు వైసీపీ నాయకుల సంస్కృతిగా మారిపోయాయని ఆయన విమర్శించారు. చట్టబద్ధమైన ఆస్తులను బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి,రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొన్నారు. అంతేకాకుండా,కబ్జాదారులకు స్థానిక ఎమ్మెల్యే వంత పాడడం ఆశ్చర్యకరంగా ఉందని,చట్టవిరుద్ధమైన కబ్జాలను ఖండించి బాధితులకు న్యాయం చేయాల్సిన ప్రజాప్రతినిధులు అక్రమాలకు మద్దతుగా మాట్లాడటం వారి వైఖరికి నిదర్శనమని టీడీపీ నేత నరవ రమాకాంత్ రెడ్డి విమర్శించారు. సంబంధిత రెవెన్యూ,పోలీసు శాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి,భూమి రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని,కబ్జాకు యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళల ఆస్తి హక్కులకు భంగం కలిగించే వారిని ఉపేక్షించరాదని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత మహిళలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని,వారి ఆస్తికి పూర్తి రక్షణ కల్పించేలా అన్ని చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎం.రామన్న బాధిత మహిళలు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దాసప్పరెడ్డి బాధిత మహిళల బంధువులు టిడిపి నాయకులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 3.75 కోట్లు

-శ్రీమఠ మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు

**మంత్రాలయం,ఆగస్టు 5,(మనం న్యూస్ ) :** ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ,జూలై , ఆగస్టు నెల 21రోజుల హుండీ ఆదాయం రూ. 3,75,91, 531లు సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు బుధవారం వెల్లడించారు. బంగారం 49 గ్రాములు , వెండి 865 , గ్రాములను భక్తులు కానుకులుగా హుండీ లో సమర్పించుకున్నారని మేనేజర్ తెలిపారు.

